ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
సంపుటి : 01
సంచిక : 101
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
శుక్రవారం, 27-10-2023



వేలకర్లు కావలెను
జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me


# యడ్డీకి జెడ్ ప్లస్ సెక్యూరిటీ



✍ జయభేరి, బెంగళూరు, అక్టోబరు 26

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడ్యూరప్పకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) ఇటీవల బెదిరింపు హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కర్నాటకలో పనిచేస్తున్న ఛాందసవాద గ్రూపుల నుంచి ముప్పు పొంచి ఉన్న దృష్ట్యా, IB ఇటీవల వారి భద్రతను అంచనా వేసింది. IB నివేదికలో అతని భద్రత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు నివేదిక కూడా సమర్పించబడింది. ఆ తర్వాత వారి భద్రతను పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు.హోం మంత్రిత్వ శాఖ సూచనల మేరకు.. యడ్యూరప్ప భద్రత బాధ్యతను సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) కమాండోల సాయుధ మిగతా 2 లో

# త్రిపుర గవర్నర్ గా నల్లు బాధ్యతల స్వీకారం




✍ జయభేరి, త్రిపుర

త్రిపుర గవర్నర్ గా నల్లు ఇంద్రసేనా రెడ్డి గురువారం ఉదయం అగర్తలా లో బాధ్యతలు స్వీకరించారు. త్రిపుర హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ దంపతులు బుధవారం నాడు . అగర్తలా చేరుకున్నారు. ఆ సమయంలో గవర్నర్ దంపతులను ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, అతని మంత్రివర్గ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎం పీ లు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అగర్తలా విమానాశ్రమయంలో ఘన స్వాగతం పలికారు. అక్కడ కొత్త గవర్నర్ కు "గార్డు ఆఫ్ హానర్" నిర్వహించారు. ఈ సందర్భం గా తన నియామకం పై రాష్ట్రపతికి, ప్రధాని కి, కేంద్ర హోమ్ మంత్రి కి నల్లు ఇంద్రసేనా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విమానాశ్రయం నుండి గవర్నర్ దంపతులు రాజ్ భవన్ కు చేరుకున్నారు. గురువారం ఉదయం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. త్రిపుర హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణ మిగతా 2 లో

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం..

# మాస్ షూటింగ్‌లో 22 మంది మృతి



✍ జయభేరి, వాషింగ్టన్, అక్టోబర్ 26

అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం సృష్టించాయి. మైనే రాష్ట్రంలోని లెవిస్టన్‌లో దుండగులు జరిపిన మాస్ షూటింగ్‌లో 22 మంది మరణించారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. దాడికి పాల్పడిన వారికోసం గాలిస్తున్నామని చెప్పారు.ఆండ్రోస్కోగ్గిన్ కౌంటీ షెరీఫ్ పోలీస్ కార్యాలయం వారి ఫేస్ బుక్ పేజీలో అనుమానితుడి ఫొటోలను విడుదల చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, అన్ని వ్యాపార సంస్థలను మూసివేయాలని సూచించారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని కోరారు.



## కొడంగల్‌కు రా.. కొడవలితో రా.. గాంధీ బొమ్మకు వద్దకు రా..

# ఇవా సవాళ్లు!

## కేసీఆర్ దమ్ము ఏంటో ఇండియా అంతా చూసింది

### అచ్చంపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

✍ జయభేరి, అచ్చంపేట, అక్టోబర్ 26:

కొడంగల్‌కు రా.. కొడవలితో రా.. గాంధీ బొమ్మకు వద్దకు రా.. అని సవాళ్లు విసురుతున్నారు. ఇది రాజకీయం అవుతుందా..? దీన్ని రాజకీయం అనుకోవచ్చునా..? అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిపై సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ దమ్ము ఏంటో ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము(ప్రజలను ఉద్దేశించి).. ఈ దమ్ము గట్టిగా బయలెల్లుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన భారీ మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ ప్రయాణం జరిగేటటువంటి ఈ పదో ఏడాదిలో మళ్లా ఒక్కసారి ఎన్నికలు వచ్చాయని కేసీఆర్ తెలిపారు. విషయం మొత్తం మీకు తెలుసు. ఎలక్షన్‌లో ఏం జరుగుతదో కూడా మీకు తెలుసు. 24 ఏండ్ల నాడు ఎవరు లేరు. ఇవాళ లేచినోడు లెవ్వనోడు లేచి కేసీఆర్ నీకు దమ్మున్నదా..? కేసీఆర్ దంగల్‌కు రా అని ఒకడు.. నువ్వు గాంధీ బొమ్మ కాడికి రా అని ఒకడు.. అసలు ఇవి సవాళ్లేనా..? ఇది రాజకీయం అవుతుందా..? రాజకీయం అనుకోవచ్చునా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి.. ఎన్నికల్లో ప్రజలు గెలిచే పరిస్థితి రావాలి.. అప్పుడే బతుకులు బాగుపడుతాయి అని కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో ఇవాళ మాట్లాడే సిపాయిలు ఎక్కడ ఉన్నారో తెలియదు. ఊరు, వాడ పక్షి లాగా తిరిగి యావత్ తెలంగాణను ఉద్యమ కెరటంగా తయారు చేస్తే మిగతా 2 లో

# ఫస్ట్ నుంచి బ్రేక్ ఫాస్ట్ పథకం



✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26

తెలంగాణలో దసరా సెలవులు ముగిశాయి. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. అయితే, ప్రభుత్వ బ్రేక్ ఫాస్ట్ పథకం నేటి నుంచి మండలానికి 5, ఆ లోపు బడుల్లో మాత్రమే అమలు కానుందని సమాచారం. నవంబర్ 1 నుంచి మరికొన్ని, ఆ తర్వాత విడతలవారీగా అన్ని చోట్లా పథకం అమలు చేసే యోచనలో ఉన్నతాధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. సీఎం అల్పాహార పథకాన్ని ఈ నెల 6 నుంచి 12 వరకూ ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి ఓ పాఠశాలలో అమలు చేశారు. దసరా సెలవుల తర్వాత ఈ పథకాన్ని అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తారని భావించారు. అయితే, కొన్ని సమస్యలతో ఈ పథకం గురువారం నుంచి ప్రతి మండలంలో గరిష్టంగా 5 పాఠశాలల్లోనే ప్రారంభం కానుందని సమాచారం.
ఈ నెల 26 నుంచి వీలైనన్ని ఎక్కువ పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకాన్ని అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆర్జేడీలను ఆదేశించారు. ఈ మేరకు తాజాగా, టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. దీనిపై ఆర్జేడీలు, డీఈవోలతో చర్చించగా అల్పాహారం వండేందుకు పాత్రలు లేవని, బ్రేక్ ఫాస్ట్ వండినందుకు అదనపు వేతనం ప్రకటించలేదని వంట కార్మికులు చెబుతున్నారని సమాధానమిచ్చారు. ఇటీవల 6 రోజులు వండినందుకు ఆ డబ్బులు ఇవ్వలేదని, ఇతర సమస్యలను కార్మికులు ప్రస్తావిస్తున్నారంటూ మిగతా 2 లో

## జనసేనతో పాటు కేఏపాల్ ను

# కలుపుకోండి



✍ జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26

బీజేపీ.. జనసేనతో పాటూ కేఏపాల్ ను కూడా కలుపుకుంటే బాగుండని టీపీసీసీ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లోని ఎఐసిసి కార్యాలయం లో టి కాంగ్రెస్ నేతలు రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి మిగతా 2 లో




# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**కేసీఆర్ పాలనలో.. సాయన్న నాయకత్వంలో ప్రతివార్డులోనూ జోరుగా అభివృద్ధి.. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని లాస్యనందిత మనవి.. కంటోన్మెంట్ వార్డు 5లో లాస్యనందిత పాదయాత్ర**

## జయభేరి అక్షర తూటా



ఓడిపోతే నీకేం నష్టం లేదు కేసీఆర్
రెస్టు తీసుకుంటాను అని అన్నారు..

అది ఎక్కడో..?
పాపం జనాలకు తెలియడం లేదు..

అసలే మీ ఎమ్మెల్యేలు బాగా తిని
గట్టిగా కుస్తీ పోటీలకు తయారైనట్టు తయారయ్యారు...
మరి ప్రతిపక్షాలు బక్కపలచగా ఉన్నాయి..

అయ్యయ్యో .....
కుస్తీ పోటీ కాదు దొర.. ఇది ఓటు పోటు..

...✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్


మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889




# కేసీఆర్ సంక్షేమ పథకాలే నాకు శ్రీరామరక్ష

✍ జయభేరి, ఉప్పల్ :

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని, బి.ఆర్.ఎస్. మ్యానిఫెస్టోని ప్రజలలలోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. మల్లాపూర్ లో బి.ఆర్.ఎస్. నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తెలిపారు.



# ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ కు ఎదురుదెబ్బ

✍ జయభేరి, మేడ్చల్

మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ ఎదురయింది. ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష, ఆమె భర్త సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి నేడు కెసిఆర్ సమక్షంలో ప్రగతిభవన్లో బిఆర్ఎస్ లో చేరుతున్నట్టు వెల్లడించారు. సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అనేవాడు నన్ను నమ్మించి తడి గుడ్డుతో గొంతుకోచాడని కొడంగల్ లో రేవంత్ రెడ్డిని ఓడించే వరకు నిద్రపోనని నాకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి విభేదాలు లేవని కానీ రేవంత్ నమ్మించి మోసడం చేయడంలో ముందుంటాడని ఆయనని మల్కాజ్గిరి ఎంపీ చేస్తే నన్ను ఎడారిలో వదిలేసిన వదిలేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత నా కార్యకర్తలతో కొడంగల్ లో రేవంత్ కు వ్యతిరేకంగా ప్రచారం చేయబోతున్నానని ఆయన తెలిపారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇవా సవాళ్లు!

తెలంగాణ వచ్చి బతికిపోయాం. గడ్డకు పడ్డాం. డిండి మీద నుంచి వచ్చాను. చాలా దూరం దుందుభి నది కనబడుతుంది. చెక్ డ్యాంలు కనబడుతున్నాయి. దుమ్ము లేసి పోయిన దుందుభిలో నీళ్లు కనబడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు.పాలమూరులో గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు వెలిసినప్పుడు ఈ నాయకులు ఎక్కడున్నారు అని కేసీఆర్ ప్రశ్నించారు. గొంతులు ఎండి నీళ్ల కోసం ఐదు కి.మీ. నడిచినప్పుడు, అర్ధరాత్రి కరెంట్ కోసం పోయి చచ్చిన నాడు, ముంబై వలస పోయినప్పుడు ఈ కొడుకులు ఒక్కడన్న ఉన్నాడా. ఎవడన్నా వచ్చిండ్రా.. రేపు వస్తారా. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. వారి మాటలు వినొద్దు. నేను చెప్పే మాటలను వినండి.. ఆలోచించండి. ఒకప్పుడు నేను పోరాటం చేశాను. ఇప్పుడు మీరు పోరాటం చేయాలి. తెలంగాణ కోసం నేను బయల్దేరినప్పుడు ఎవరికీ నమ్మకం లేదు. పిడికెడు మందిని పెట్టుకుని, పోరాటం చేశాం. నిజాయితీగా, దమ్ము, ధైర్యంతో ముందుకెళ్తే.. విధిలేక తెలంగాణను ఇచ్చారని కేసీఆర్ గుర్తు చేశారు.పదేండ్ల కింద తెలంగాణ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని ప్రజలకు కేసీఆర్ సూచించారు. కరెంట్, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. వలస బతుకులు, పటాకులు కాలినట్టు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలుడు. ఆ గోస యాది చేసుకుంటే భయం అయితది. అంత గోస అనుభవించింది తెలంగాణ. 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం మనదే. కాంగ్రెసోళ్లు పోయి కర్ణాటకలో నరికారు.. కానీ కరెంట్ ఇవ్వలేదు. కర్ణాటక రైతులు కరెంట్ కోసం ధర్నాలు చేస్తున్నారు. ఇండియా మొత్తంలో ప్రధాని రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ లేదు అని కేసీఆర్ తెలిపారు.ఇక రాష్ట్రంలో బీజేపీ ముఖ్యమంత్రులు దిగుతారని కేసీఆర్ అన్నారు.వారి రాష్ట్రాల్లో మంచినీళ్లు,కరెంట్ ఇవ్వలేనోళ్లు వచ్చి ఉపన్యాసాలు చెబుతారు. కానీ కేసీఆర్ దేశానికి ఒక మార్గదర్శనం చూపించారు.ఇండియాలో ఒక్కటే ఒక్క స్టేట్..ఇంటింటికీ మంచినీళ్లు ఇచ్చేది మనమే. కేసీఆర్ దమ్ము సంగతి ఇండియా అంతా చూసింది.మీరంతా కేసీఆర్ దమ్ము.. ఈ దమ్ము గట్టిగా బయల్లెలుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## యడ్డీకి జెడ్ ప్లస్ సెక్యూరిటీ

సిబ్బంది నిర్వహిస్తారు. యడ్యూరప్ప భద్రత కోసం మొత్తం 33 మంది సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని మోహరించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అదనంగా, అతని నివాసం వద్ద 10 మంది సాయుధ స్టాటిక్ గార్డులు, ఆరుగురు వ్యక్తిగత భద్రతా అధికారులతో (PSOs) రౌండ్‌దిక్లాక్ భద్రతను నిర్ధారించడానికి నియమించబడతారు.కాన్వాయ్‌లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన డ్రైవర్లు కూడా ఉన్నారు. వారు ప్రమాదం జరిగినప్పుడు అతన్ని సురక్షితంగా తీసుకెళ్లగలరు. 12 మంది సాయుధ ఎస్కార్ట్ కమాండోలను మూడు షిఫ్టుల్లో మోహరించి, సంభావ్య బెదిరింపులకు వ్యతిరేకంగా నిరంతరం నిఘా ఉంచుతారు. నిరంతరం నిఘా ఉంచేందుకు షిఫ్టుల వారీగా ఇద్దరు పరిశీలకులను నియమిస్తారు. వీరిలో యడ్యూరప్ప ఎల్లప్పుడూ రెండు అంచెల భద్రతను కలిగి ఉంటారు. వారి భద్రత కోసం మోహరించిన కమాండోలు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం కలిగి ఉన్నారని, ఆయుధాలు లేకుండా కూడా పోరాడడంలో కూడా ప్రవీణులు అని తెలుస్తోంది. వారికి మెషిన్ గన్‌లు, ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలను రౌండ్ ది క్లాక్ అమర్చారు. యడ్యూరప్ప కుటుంబానికి చెందిన చాలా మంది రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. అతనికి ఇది వరకే తీవ్రవాద గ్రూపుల నుండి బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత హోం మంత్రిత్వ శాఖ ఈ ముఖ్యమైన చర్య తీసుకుంది.

## త్రిపుర గవర్నర్ గా బాధ్యతల స్వీకారం

స్వీకారం చేయించారు. అనంతరం రాజభవన్ లో ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, సీనియర్ అధికారులతో నల్లు ఇంద్రసేనా రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రం లో అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను. ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, వివరించారు. సమావేశం లో నల్లు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, సాధారణ పౌరులు సైతం సాధికారత సాధించేలా అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా అనేకమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు గవర్నర్ కు అభినందనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అభిమానులు పూల దండలతో నల్లు ఇంద్రసేనా రెడ్డిని సత్కరించారు. అనంతరం రాజభవన్ లో గవర్నర్ దంపతులు "హై టీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహ, సహచర మంత్రులు, అధికారులు, న్యాయమూర్తులు, మీడియా సిబ్బంది హాజరయ్యారు.. కార్యక్రమానికి హాజరైన వారందరికీ గవర్నర్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.

## జనసేనతో కేఏపాల్ ను కలుపుకోండి

వెంకట్ రెడ్డి ల మాట్లాడారు. ఈనేపథ్యంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న ఎన్నికల కమిషన్ ను కలిశామన్నారు. నోటిఫికేషన్ లోపల నగదు బదిలీలు పూర్తి చెయ్యాలని కోరామన్నారు. రిటైర్డ్ అధికారులను.. కొనసాగిస్తూ అధికార దుర్వినియోగాన్నికి ప్లాపడుతున్నారు వెంటనే తొలగించాలని అన్నారు. నిజాం దగ్గర రజాకార్ల లాగా.. కేసీఆర్ వద్ద ఈ అధికారులు రజాకార్ల లా పనిచేస్తున్నారని అన్నారు. అధికారులు బీఆర్ఎస్ ఎన్నికల నిర్వహణ చేస్తున్నారని మండిపడ్డారు. అంజనీ కుమార్, స్టీఫెన్ రవీంద్ర లను బదిలీ చెయ్యాలని కోరామని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమేష్ కుమార్, స్మితా సబర్వాల్, జయేష్ రంజన్ లు బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. రైతు బంధు, దళిత బంధు, బిసి బంధు, కళ్యాణ లక్ష్మి, శాది ముభారక్ నిధులు నవంబర్ 2 లోపు విడుదల చెయ్యాలని కోరారు. లబ్ధిదారులకు ఏ నిధులు పెండింగ్ లో పెట్టినా.. మా ప్రభుత్వం వచ్చాక మా హామీ మేరకు డబుల్ నిధులు వస్తాయన్నారు.కేసీఆర్ ఏం చెప్పినా అమలు చెయ్యరన్నారు.కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడిగడ్డ ప్రాజెక్ట్ ఎందుకు భూమిలోకి కుంగింది? అని ప్రశ్నించారు. ఆ ప్రాజెక్ట్ వద్ద బొగ్గు నిక్షేపాలు ఉంటాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణ నాణ్యత లోపం అన్నారు. సాయిల్ టెస్ట్ వంటి జాగ్రత్తలు పడలేదున్నారు. గాల్లో మేడలా మెడిగడ్డ ప్రాజెక్ట్ ను నిర్మించారని ఆరోపించారు. మావోయిస్టుల మీద, సంఘ విద్రోహ శక్తులు చేశారని ప్రచారం మొదలు పెట్టారని మండిపడ్డారు. కేసీఆర్ జైలు కు వెళ్ళే పరిస్థితి వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. డ్యాం సేఫ్టీ అధికారులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. ఇసుక కొట్టుకు పోతే డ్యాం కుంగింధి అంటే, ఎంత నాణ్యత లోపం ఉందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేసీఆర్ అక్రమ సంపాదనలో కేంద్రానికి కప్పం కడుతున్నారని అన్నారు. అందుకే కేంద్రం కేసీఆర్ ను కాపాడుతోందన్నారు. ఎన్నికల అధికారులకు పిర్యాదు చేయడం ప్రాసెస్ అన్నారు.అధికారులు తీసుకునే చర్యలను బట్టి మా తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. కేసీఆర్, హరీష్, కెటిఆర్ లు ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పరని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉంది . అందుకే అక్కడ ఎటువంటి దాడులు ఉండవన్నారు. ఎన్నికలు ఉండే రాష్ట్రాలకు ఈడి, సిబిఐ లు ముందు వెళ్తాయన్నారు. కాంగ్రెస్ ను వీడిన నాయకులు బీజేపీ సిద్ధాంతాలు నమ్మిపోలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ.. కేసీఆర్ పై చర్యలు తీసుకుంటుంది అని నమ్మారన్నారు. అది అక్కడ సాధ్యం కాదని నమ్మి వెనక్కి వస్తున్నారని తెలిపారు. రాజ్ గోపాల్ రెడ్డి, డి.కె అరుణ, విజయశాంతి, విశ్వేశ్వర్ రెడ్డిలు సిద్ధాంతాలు నమ్మి బిజెపిలో చేరలేదని స్పష్టం చేశారు. బీజేపీ.. జనసేనతో పాటూ కే.ఏ.పాల్ ను కూడా కలుపుకుంటే బాగుండని వ్యంగాస్త్రం వేశారు. కొడంగల్ లో పోటీ చేద్దామని కేసీఅర్ ను కొర్తున్నానని అన్నారు. పార్టీ ఆదేశిస్తే రేవంత్, భట్టి ఎక్కడయినా పోటీ చేస్తాం, కేసీఆర్, కెటిఆర్ లను చిత్తు చిత్తుగా ఓడిస్తామన్నారు. కేసీఆర్ చెల్లింపులు వాయిదా వేస్తే కాంగ్రెస్ రాగానే చెల్లిస్తుందన్న రేవంత్. ఒకవేళ కేసీఆర్ చెల్లింపులు వాయిదా వేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చెల్లిస్తుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ను బూచిగా చూపి కేసీఆర్ చెల్లింపులు ఆపాలని చూస్తున్నారని.. కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసినా...బీఆరెస్ ను ఓటమి నుంచి ఎవరూ కాపాడలేరరని స్పష్టం చేశారు. నాణ్యతాలోపం వల్లే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయయని.. కుట్ర కోణాన్ని తెరపైకి తెచ్చి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. క్రిమినల్ కేసులు పెట్టి విచారిస్తే తప్ప అసలు విషయం బయటకు రాదన్నారు. మేడిగడ్డ కాదు.. కేసీఆర్ ప్రభుత్వం కుంగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. హరీష్, కేటీఆర్ బిల్లా రంగా లాంటివారు.. కేసీఆర్ చార్లెస్ శోభారాజ్ లాంటి వారని।. వాళ్ళేం చేశారో చెప్పకుండా కాంగ్రెస్ పై ఎదురు దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. ఈడీ, ఐటీ, సీబీఐ బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు అన్నారు. బంధు, దళిత బంధు పథకాలను ఆపాలని రేవంత్ రెడ్డి ఈసీకి పిర్యాదు చేశారని.. కాంగ్రెస్ పార్టీ రైతుద్రోహి, దళిత ద్రోహి బీఆర్ఎస్ నేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఈ సాకుతో చెల్లింపులు ఆపేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని.. రెండో తేదీ లోపు సంక్షేమ పథకాల లబ్దిదారులందరికీ చెల్లింపులు చేయాలనేది తమ విధానమని రేవంత్ చెబుతున్నారు. ఈ అంశపై రాజకీయ దుమారం రేగే అవకాశం ఉంది. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల పేరుతో ఓటర్ల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయవద్దని కాంగ్రెస్ అంటోంది.

# లగ్గం ఎట్లా జేయ్యాలే!?

## వనికిస్తున్న ఎన్నికల కోడ్!?

- ఎన్నికల కోడ్ నిబంధనలు ఇప్పుడు సాధారణ జనాన్ని పీడిస్తున్నాయి
- నవంబర్ అక్టోబర్లో జరగాల్సిన పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయి
- పాలకులు ప్రజలపైనే ఎలక్షన్ కోడ్ ప్రజలపై నే
- హత విధి...
- 'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్

✍ జయభేరి, హైదరాబాద్ :

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన దగ్గర నుంచి తెలంగాణలో నోట్ల కట్టలు హద్దు అదుపు లేకుండా పోలీసులకు దొరికిపోతున్నాయి. 500 రూపాయల నోట్ల కట్టలు లెక్కలేనన్ని కోట్ల రూపాయల నగదును పట్టుకుంటున్న పోలీసులకు దిమ్మతిరిగిపోతుందనే చెప్పాలి... కేవలం ఎన్నికల్లో జనాలకు డబ్బులు పంచాలనే ఉద్దేశంతోనే ఈ డబ్బులు దొరుకుతున్నాయ!? లేక వేరే వేరే అవసరాల!? అనే అంశం ఎవరికి అర్థం కావట్లేదు. ఇక టూ వీలర్ పై కార్లలో తీసుకుపోయే డబ్బులకు సరైన ఆధార పత్రాల లేకుండా వెళ్లే వారికి షాక్ తగులుతుందీ.. మొత్తానికి కట్టలే కట్టలు నోట్ల కట్టలు భారీగా దొరికిపోతున్న, తీసుకు వెళ్ళే వారు తీసుకెళ్తూనే ఉన్నారు. ఎన్నికల కోడ్ పక్కగా నడుస్తుందా !? మరి అధికార పార్టీ వాళ్లు డబ్బులే తీసుకెళ్లట్లేదా!? అనే అనుమానాలకు తావిస్తోంది.

**ఎన్నికల నగర మోగినప్పటి నుంచి చెక్ పోస్ట వద్ద తనిఖీలు, రోడ్డు మీద తనిఖీలు, ఈ తనీఖీల్లో పెద్ద మొత్తంలో బయటపడుతున్న**



**నోట్ల కట్టలు... 24 గంటలు పోలీసుల తనిఖీలతో హైదరాబాదు నగరం అట్టుడికిపోతుంది.. పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్న ఒక్కో వ్యక్తి దగ్గర లక్షల రూపాయలు దొరికిపోతున్నాయి... వాస్తవానికి రోడ్డు మీద వెళ్తున్న కార్లను, స్కూటర్లను ఆపేసి చెక్ చేస్తున్న పోలీస్ చెక్పోస్ట్ల వల్ల సాధారణ జనాలకు చాలా ఇబ్బంది అసలు ప్రజల దగ్గర ఇంతింత డబ్బు ఎక్కడిది !? అనే సందేహం రాక మానదు... అసలే ఎన్నికల్లో జనాలకు డబ్బులు పంచాలని ఇప్పటికే కర్ణాటక నుంచి దాదాపు కోట్ల రూపాయలను మన పోలీసులు పట్టుకున్నారు ఇది అందరికీ మనకు తెలిసిన విషయమే... మరి అధికార ప్రభుత్వం నోట్ల కట్టలు తీసుకెళ్లట్లేదా!? లేదంటే ప్రభుత్వం పెద్దలు నోట్ల కట్టలు రవాణా చేయడం లేదా!? అనే విషయం పై పలు అనుమానాలకు తావిస్తోంది అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.. ఇదిలా ఉంటే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో భాగంగానే పోలీసులు కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘాలను ఏర్పాటు చేశాం అంటున్నారు. 24 గంటల పాటు ఎక్కడికి అక్కడ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.**



ఈ క్రమంలో భారీగా నగదు తో పాటు వెండి బంగారం కూడా పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు... ఇన్ని రోజులు ఈ నగదు ఎక్కడ ఏ మూలకు బస్తాలలో దాగుందో తెలియదు కానీ ఇప్పుడు నోట్ల కట్టలు కట్టలు కట్టలుగా బయటపడుతుంటే.. పాపం జనాలు చూసి ఏడవడం తప్ప అయ్యో మాకు లేకపోయే అన్న బాధ కూడా కలుగుతుందట... ఎన్నికల పుణ్యమాని దొరికిన డబ్బు అంతా ఎక్కడికి పోతుందో అని ఆలోచిస్తున్న ప్రజలకు సమాధానంగానే పోలీసులు ఐటి వాళ్లకి ఇస్తున్నామని చెప్తున్నారు.

**అందుకే ఓ జనాలు జర జాగ్రత్తగుండండి..**

మీరు నగదును పట్టుకెళ్లేటప్పుడు దానికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి హ్యాపీగా మీ పనులు మీరు చేసుకోండి అంటున్నారు పోలీసులు. నిజమే కదా ఎన్నికల కోడ్ అమలులో పక్కాగా పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చాలావరకు బంగారం వెండి దొరికినట్టుగా మనం చూస్తున్నాం. మొత్తానికి హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు పోలీసులు భారీగా నగదును పట్టుకున్నారు.

**50 వేల కంటే ఎక్కువగా ఉంటే కచ్చితంగా దానిని పట్టుకొని విచారిస్తామని సరైన పత్రాలు ఉంటే వదిలేస్తామని లేకపోతే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి ఎన్నికల పుణ్యమా అని భారీగా నగదు బంగారం వెండి దొరుకుతున్నాయి.**

ఇక ఈ రెండు నెలల్లో ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఆయా కుటుంబాల్లో తల్లిదండ్రులు ఆడపిల్లకు పెళ్లిళ్లు చేయాలంటే జంకుతున్నారు. నగదు బంగారం దారి మధ్యలో పోలీసులు తనిఖీ చేసి పట్టుకుంటే పెళ్లి ఆగిపోతుందనే భయాన్ని తమనుండి పోగొట్టుకోలేకపోతున్నారు. వాస్తవానికి ఎన్నికల కమిషన ప్రజల అవసరాలకు కొంత వెలుసుబాటిస్తే బాగుంటుంది అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అందుకే లగ్గం ఎట్లా చేయాలే అని ఆలోచిస్తూ ఈ ఎన్నికలు తొందరగా అయిపోతే బాగుండు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

✍ జయభేరి, హైదరాబాద్ :

సీఎం కేసీఆర్ పాలనలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ రూపురేఖలు మారాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తెలిపారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నాయకత్వంలో ప్రతి వార్డులోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందన్నారు. ఆ అభివృద్ధిని చూసి తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని లాస్యనందిత విన్నవించారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గం 5 వార్డు పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో ఆమె పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మహాత్మాగాంధీ నగర్ బస్తీ, సంజీవయ్య నగర్, వీకర్ సెక్సన్, సెకండ్ లక్ష్మీనగర్, ఇంద్రపురి రైల్వే కాలనీలో పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా లాస్యనందితకు ఘనస్వాగతం లభించింది. జనం అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికారు. బొట్టు పెట్టి మరీ ఆశీర్వందించారు. ప్రచారంలో ఎటు చూసినా గులాబీజెండాలే కనిపించాయి. గులాబీశ్రేణులు డప్పు దరువులతో ఆమెకు ఘనస్వాగతం పలికారు. కేసీఆర్ కు జై అంటూ నినాదాలతో సందడి చేశారు. గుర్తుల గుర్తుంచుకో కారును గుర్తుంచుకో అంటూ నినదించారు. ఈ సందర్భంగా లాస్యనందిత మాట్లాడుతూ సమైక్యపాలనలో అభివృద్ధికి నోచుకోని కంటోన్మెంట్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్ గా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందన్నారు. మిగిలిన చిన్న చిన్న సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇంకా ఫెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు గులాబీపార్టీ సిద్ధంగా ఉందన్నారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే కంటోన్మెంట్ ను రాష్ట్రంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని లాస్యనందిత స్పష్టం చేశారు. పాదయాత్ర సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిదారులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ప్రత్యేకంగా మాట్లాడారు. అవ్వ, తాత అంటూ వృద్ధులతో మమేకమయ్యారు. నెలనెలా పెన్షన్ అందుతుందా అంటూ ఆరా తీశారు. లాస్యనందితకు బదులిస్తూ వృద్ధులు, యువత అంతా బీఆర్ఎస్‌కు జై కొట్టారు. లాస్యనందితకు వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. జయహో కేసీఆర్ అని నినదించారు. లాస్యనందిత విజయం ఖాయమని వృద్ధులు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలంతా లాస్యనందిత వెన్నంటి ఉంటామని మాట ఇచ్చారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు పెద్దల నర్సింహ్మ యాదవ్, పార్టీ నేతలు గిరి, రావు, రాజు, రిచర్డ్ రాజు, బాలమ్మ, పద్మ, మాస్టర్ తో పాటు యువ నాయకులు, ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, మహిళా విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ కాలనీ పేజ్ 2 అధ్యక్షులు బీతోజు భాస్కర్ చారి

### గౌరవ అధ్యక్షులుగా పెండ్యాల కేదారి.. ప్రధాన కార్యదర్శిగా పలమారు వెంకటేశం.. ముఖ్యఅతిథిగా చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త రవి గౌడ్

✍ జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెండవ డివిజన్లోని కాకతీయ కాలనీ ఫేజ్ 2 నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు జనం న్యూస్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ బీతోజు భాస్కర్ చారి (జర్నలిస్ట్), గౌరవ అధ్యక్షులు పెండ్యాల కేదారి, ప్రధాన కార్యదర్శి పరుమాల వెంకటేశం, ఉపాధ్యక్షులు సబ్బారాపు సత్యనారాయణ, కోశాధికారి బసెట్టి రామ్ చరణ్, సలహాదారుడు యాస శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీ ఓరుగంటి మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెంగిచెర్ల మాజీ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త రవిగౌడ్ విచ్చేసి నూతన కమిటీ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేసినారు. కాలనీ సంక్షేమానికి కృషి చేస్తానని, కాలనీకి కమాన్ డొనేట్ చేస్తానని చెప్పడం జరిగింది. అనంతరం అధ్యక్షులు బీతోజు భాస్కర్ చారి మాట్లాడుతూ ఏకగ్రీవంగా నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాలనీ సంక్షేమానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కొత్వాల్ గిరి, పడాల భాస్కర్,





గూడ రామరాజు, సారా అజయ్, ఎద్దుల సిద్ధిరాజు, రాజేశ్వర్ రెడ్డి, రంజిత్, రాజు, దేవేందర్, సురేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఫస్ట్ నుంచి బ్రేక్ ఫాస్ట్ పథకం

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, చదువుపై దృష్టి సారించే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వం 'సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం' అమలుకు శ్రీకారం చుట్టింది. దసరా కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 వేలకు పైగా బడుల్లో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా మొత్తం 23 లక్షలకు పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి రోజూ ఉదయం 9.30 గంటలకు అల్పాహారం అందించనున్నారు. ఈ పథకం అమలుకు సర్కారు రూ.100 కోట్లు విడుదల చేసింది.

సోమవారం - ఇడ్లీ సాంబార్ లేదా గోధుమ రవ్వ ఉప్మా, చట్నీ
మంగళవారం - పూరీ, ఆలు కుర్మ లేదా టమాటా బాత్ విత్ రవ్వ, చట్నీ
బుధవారం - ఉప్మా, సాంబార్ లేదా కిచిడి, చట్నీ
గురువారం - మిల్లెట్ ఇడ్లీ, సాంబార్ లేదా పొంగల్, సాంబార్
శుక్రవారం - ఉగ్గాని/ పోహా/మిల్లెట్ ఇడ్లీ, చట్నీ లేదా గోధుమ రవ్వ కిచిడీ, చట్నీ
శనివారం - పొంగల్/సాంబార్ లేదా వెజిటబుల్ పొలావ్, రైతా/ ఆలు కుర్మా.

కాగా, తమిళనాడులో విజయవంతంగా అమలవుతున్న పథకాన్ని పరిశీలించిన రాష్ట్ర అధికారుల బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా మన రాష్ట్రంలోనూ అందరి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. కాగా, తమిళనాడులో కేవలం ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల వరకే అమలు చేస్తుండగా, తెలంగాణలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైతం బ్రేక్ ఫాస్ట్ అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వంపై ఏటా రూ.400 కోట్ల అదనపు భారం పడనుంది.

ప్రభాత జయభేరి
jayabheridaily.com
జనరల్ న్యూస్
శుక్రవారం
27.10.2023


# భారీగా హాజరైన గులాబీ దండు

## ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డికి రోజురోజుకీ పెరుగుతున్న మద్దతు.. కార్యకర్తలకు రావుల శ్రీధర్ రెడ్డి దిశా నిర్దేశం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం, మల్లాపూర్ డివిజన్ లోని వియన్ఆర్ గార్డెన్స్ లో ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎం.బి.సి. చైర్మన్ తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు. ఈ సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి తన పదునైన మాటలతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతూ, బండారి లక్ష్మారెడ్డి గెలుపుకై అనుసరించాల్సిన విధానాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, మధ్య మధ్యలో గులాబీల జెండా పాటను వినిపిస్తూ మహిళా కార్యకర్తల్లో జోష్ నింపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లలో బలంగా తీసుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అంటూ, అందర్ని కలుపుకుపోతూ, పార్టీ సైన్యాన్ని పెంచుకుంటూ జోరుగా ప్రచారం చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికగా మేనిఫెస్టోనీ స్పష్టంగా వివరిస్తూ, కాంగ్రెస్ బిజెపి పార్టీల ఫేక్ హామీలను, విష ప్రచారాలను, ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టే అంశాల పట్ల గులాబీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు.







ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..గత 25 సంవత్సరాలగా కాంగ్రెస్ పార్టీకి సైనికుడిగా పని చేస్తూన్న తనకు సముచిత స్థానం ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ సుదీర్ఘంగా పోరాటం చేసి, అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి, సాధించిన తెలంగాణలో సంక్షేమ పథకాలతో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష అంటూ, కేటీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ మోడ్రన్ సిటీగా, ఐటి హబ్ గా మారిందని కొనియాడారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అయ్యిందని, బండారి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి పది డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల ప్రసిడెంట్ లు, ముఖ్య నాయకులు, ఉద్యమ నాయకులు, పార్టీ మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యి సమావేశాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తనకు ఉప్పల్ నియోజకవర్గం టికెట్ ఇచ్చినందుకు కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంత భారీ సంఖ్యలో తరలొచ్చిన మీ అందరిని చూస్తుంటే నా కడుపు నిండిపోయిందంటూ, మీ ఆశీర్వాదం వల్లే ఈరోజు అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, మీ అందరి బాధ్యత తనదేనని హామీనిచ్చారు. కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచిందన్నారు. కేటిఆర్ నాయకత్వంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. తనకు టికెట్ వచ్చిన తర్వాత ఉప్పల్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి 100 పడకల ఆసపత్రిని కేసీఆర్ కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి మంజూరు చెపించానన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ఒక జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. అధికారంలో లేకుండానే మీకోసం ఇంత చేస్తున్న నాకు అవకాశం ఇస్తే తెలంగాణలోనే ఉప్పల్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని మాటిచ్చారు. దేశంలోనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను తీర్చిదిద్దిన కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోవాలంటే, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థిగా కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.





# నన్ను చంపేస్తారట

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 26**

ఎన్నికల సమయంలో గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్.. తన భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. తనతోపాటు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ప్రాణహాని ఉందంటూ సంచలన ప్రకటన చేశారు. చంపేస్తానంటూ కొన్ని రోజులుగా తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ పేర్కొన్న రాజాసింగ్ బుధవారం తనకు మరో బెదిరింపు కాల్ వచ్చిందని తెలిపారు. తనను, తన కుంటుంబాన్ని, ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకు వస్తున్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను హతమారుస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చినట్లు రాజాసింగ్ తెలిపారు. ఈ మేరకు ఓ వీడియోతో పాటు నగర పోలీసు కమిషనర్‌కు ఇచ్చిన ఫిర్యాదు లేఖను రాజాసింగ్ విడుదల చేశారు. కాల్ చేసిన వ్యక్తి సుమారు 6 నిమిషాల పాటు మాట్లాడాడని.. తెలంగాణ ఎన్నికల ఫలితాలు వచ్చేలోపే చంపేస్తామని బెదిరించినట్లు రాజాసింగ్ ఫిర్యాదులో తెలిపారు.సిటీ పోలీసులకు ఇచ్చిన వీడియో స్టేట్ మెంట్ లో.. బుధవారం మధ్యాహ్నం 1:59 గంటలకు తనకు కాల్ వచ్చిందని రాజాసింగ్ చెప్పారు. "ఎన్నికలు లేదా కౌంటింగ్ రోజు ముందు నన్ను, నా కుటుంబానికి హాని కలిగిస్తామని కాలర్ బెదిరించాడు.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోష్‌మహల్‌లో ప్రచారం చేసేందుకు నగరానికి వచ్చినప్పుడు తమకు హాని తలపెడతామని కాల్ చేసిన వ్యక్తి చెప్పాడు.. ఆ నంబర్ కాలర్ ఐడీ విదేశాలకు చెందినది.." అంటూ రాజాసింగ్ తెలిపారు. "ఈ వ్యక్తికి నా ప్రతి కదలిక గురించి హైదరాబాద్‌లో నివసించే వ్యక్తి నిరంతరం వివరిస్తున్నాడు. నా కుటుంబ సభ్యుల గురించి.. నేను ప్రచారానికి వెళ్లినప్పుడు.. ఏ బుల్లెట్ నడుపుతానో, అలాగే పలు విషయాల గురించి అతనికి తెలుసు" అని రాజా సింగ్ వివరించారు. "నేను గతంలో బెదిరింపు కాల్‌లను ఎదుర్కొన్నప్పటికీ, పోలీసులు ఈ ప్రత్యేక ముప్పును పరిష్కరించడం అత్యవసరం, ముఖ్యంగా యూపీ ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకున్న ప్రస్తావన కారణంగా.. చర్యలు తీసుకోండి" అంటూ డిజిపికి విజ్ఞప్తి చేశారు.కాగా.. వివాదాస్పద వ్యాఖ్యల అనంతరం ఏడాది తర్వాత భారతీయ జనతా పార్టీ రాజాసింగ్ పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. అంతేకాకుండా.. మళ్లీ బీజేపీ గోషామహల్ టికెట్ ను కేటాయించింది. ఈ మేరకు ఫస్ట్ లిస్ట్‌లోనే బీజేపీ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే.

# చంద్రబాబు బెయిల్ పిటీషన్

**జయభేరి, విజయవాడ, అక్టోబరు 26**

స్కిల్ స్కాం కేసులో అరెస్టై రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ హైకోర్టులో గురువారం హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్ పై అత్యవసర విచారణ జరపాలంటూ ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 3 నెలల క్రితం చంద్రబాబు ఎడమ కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు కుడి కంటికి ఆపరేషన్ జరపాల్సి ఉందని వివరించారు. శుక్రవారం వెకేషన్ బెంచ్ ముందుకు ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆరోగ్య సమస్యల్ని దాచి పెడుతోందని ఆరోపించారు. చంద్రబాబు కంటి సమస్యలకు చికిత్స అవసరమని బుధవారం ఆయన్ను పరిశీలించిన ప్రభుత్వాస్పత్రి కంటి వైద్యులు నివేదిక ఇచ్చినట్లు వారు చెబుతున్నారు. అయితే, చంద్రబాబు కంటికి ఇప్పట్లో ఎలాంటి చికిత్స అవసరం లేదన్నట్లుగా సదరు నివేదికను మార్చి ఇవ్వాలని ప్రభుత్వ వైద్యులపై జైలు అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బుధవారం జైలు అధికారులు విడుదల చేసిన చంద్రబాబు హెల్త్ బులెటిన్ లోనూ ఆయన కంటి సమస్యలను ప్రస్తావించలేదని అభ్యంతరం తెలిపారు. మరోవైపు, టీడీపీ నేతల ఆరోపణలను రాజమహేంద్రవరం జైలు సూపరింటెండెంట్ రాహుల్ ఖండించారు. చంద్రబాబుకు 4 నెలల క్రితం ఓ కంటికి కేటరాక్ట్ ఆపరేషన్ జరిగిందని, రెండో కంటికి ఆపరేషన్ అవసరం లేదని బుధవారం ఆయన్ను పరిశీలించిన వైద్యులు చెప్పారని తెలిపారు.మరోవైపు, తిరుపతి జిల్లాలో రెండో రోజు నారా భువనేశ్వరి 'నిజం గెలవాలి' యాత్ర కొనసాగుతోంది. శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవర్గాల్లో ఆమె పర్యటిస్తున్నారు. చంద్రబాబు అరెస్ట్ తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను పరామర్శిస్తుండగా, తంగెళ్లపాలెంలో మోడం వెంకటరమణ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. 'నిజం గెలవాలి' యాత్రపై దర్శక నిర్మాతలు రాఘవేంద్రరావు, అశ్వినీదత్ స్పందించారు. ఈ యాత్రకు వస్తున్న స్పందన చూస్తుంటే నిజం నిజంగానే గెలుస్తుందనే నమ్మకం వచ్చిందని దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెలిపారు. నిజం గెలిచి ప్రజా విజయభేరి మోగించే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర ప్రాంతాల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక అరాచకాలకు అంతిమ ఘట్టం 'నిజం గెలవాలి' అని అశ్వనీదత్ అన్నారు.

# తెలంగాణ రైతాంగానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**జయభేరి, ఉప్పల్:**

తెలంగాణ రైతులకు కేసీఆర్ అమలుచేస్తున్న రైతుబంధు పథకం గురించి మాజీ పిసీసి అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యల్ని ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం, కాప్రా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మరోసారి కాంగ్రెస్ నాయకులకు రైతుల మీద ఉన్న కపట ప్రేమ బయటపడిందన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దు 3గంటల కరెంట్ చాలు అంటాడు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధు దండగ అంటాడు, ఇలాంటి వాళ్ళని నమ్మితే రైతులను నట్టేట ముంచేస్తారన్నారు. మేము రేపు అధికారంలోకి వస్తే కరెంట్, రైతు బంధుకు చరమగీతం పాడుతామని కాంగ్రెస్ నాయకులు చెప్పకనే చెప్తున్నారని ఎద్దేవ చేశారు. రైతుల కోసం మీరేం చెయ్యరు, కేసీఆర్ చేస్తుంటే ఆపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు కర్ణాటకలో కరెంట్ హామీ ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు. మీరిచ్చిన ఫేక్ హామీలు నమ్మిన రైతులు కరెంట్ లేక, వారు పడుతున్న కష్టాలు అర్థం కావాలని చెప్పి, కరెంటు డిపార్ట్మెంట్ లోకి మొసలిని తీసుకొచ్చి వదిలేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలేదు, అప్పుడే రైతులు రోడ్ ఎక్కారని, కాంగ్రెస్ పుణ్యాన కరెంట్ డిపార్ట్మెంట్ వాళ్ళు కష్టపడుతున్నారని తెలియజేశారు. ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడుగుతున్న కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా రైతులకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మేము రెండు సార్లు అధికారంలో ఉండి రైతులకు రైతుబంధు అమలు చేస్తూ అండగా ఉంటున్నామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద ప్రేమ ఉంటే ఎలక్షన్ కమిషన్ కి ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకొని, తెలంగాణ రైతాంగానికి, యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.




# పెద్దమ్మతల్లి దేవాలయ భూమి పూజ కార్యక్రమం

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా యంత్ర ప్రతిష్ఠాపన,శంకువును ఏర్పాటు చేసి పూర్ణాహుతి హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి రఘు మాట్లాడుతూ గ్రామస్తుల అందరికీ సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో మొదలు పెట్టి పూర్తి చేస్తామని వెల్లడించారు.పెద్దమ్మతల్లి ఆశీస్సులతో గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుడి రఘు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మార్కంటి యాదయ్య, మాజీ అధ్యక్షుడు సార రామలింగం, సర్పంచ్ బాబు యాదవ్, వార్డు సభ్యులు, యూత్ అధ్యక్షుడు మర్కొంటి నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్, శ్రీరామ్, గౌతమ్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్, తిరుమణి రమేష్, సంఘం నాయకులు మేకల కృష్ణ, బాలు, తుపాకుల కృష్ణ, దేవేందర్, ప్రభాకర్, నర్సింహా, శ్రీనివాస్, రాజు గ్రామ పెద్దలు నక్క మల్లికార్జున్, కోలా వెంకటేష్, గాదం రాములు, డప్పు కృష్ణ, దుందిగాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**జయభేరి, మేడ్చల్ :**

ఈనెల 27న మేడ్చల్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు మేడ్చల్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ పట్టణంలో 27వ తేదీన ఉదయం 11 గంటలకు మున్సిపల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు ఆయన చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు పథకాలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వేముల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో నిర్వహించనున్న మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులు సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న మేడ్చల్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు హాజరుకానున్నట్లు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్. ఆనంద్ కుమార్. కిరణ్ రెడ్డి. లక్ష్మణ్ ముదిరాజ్. సందీప్ రెడ్డి. వేముల రంజిత్ రెడ్డి. నడికొప్పు రంజిత్ ముదిరాజ్. సందీప్ యాదవ్. దండు శ్రీకాంత్. లవంగు రాకేష్. గూండా శ్రీధర్. పత్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మండలంలోని రావల్ కోల్, ఎలంపేట్, రాజబోల్లారాం తండా, మునిరాబాద్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. బూత్ కమిటీలు గ ఏర్పాటైన ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీలు గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదావ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేశం, సర్పంచ్ లు మహేందర్ ముదిరాజ్, గణేష్, మాంగ్య నాయక్, వెన్నెల రామకృష్ణ, ఎంపిటిసి కుమార్, నాయకులు రాజమల్లా రెడ్డి, రవి, ప్రభాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గ్రామశాక అద్యక్షులు నరేందర్, రాజశేఖర్, సత్తి రెడ్డి, రవి నాయక్, మేడ్చల్ మండల జెనరల్ సెక్రటరీ నవనీత తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటీ లోని 7వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్ రావు,పలువురు కార్యకర్తలు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ అధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి మల్లారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ రెడ్డి, పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శేకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాలమల్లేష్, దుర్గం వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# #RT4GM ఘనంగా ప్రారంభం

మాస్ మహారాజా రవితేజ, మాస్ మేకర్ గోపీచంద్ మలినేని నాల్గవ సారి కలసి చేస్తున్న ప్రాజెక్ట్ ఇంకా ఫ్లోర్‌లపైకి వెళ్ళకముందే ప్రతి అనౌన్స్ మెంట్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసింది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ మేకర్స్ నిర్మించనున్న #RT4GM భారీ స్థాయిలో రూపొందనుంది. ఈ సినిమాలో రవితేజ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించనున్నారు. రవి తేజ, సెల్వరాఘవన్, ఇంధూజ రవిచంద్రన్, ఇతర టీమ్ సభ్యులు, పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ఈరోజు గ్రాండ్ గా ప్రారంభమైంది. స్క్రిప్ట్‌ని అల్లు అరవింద్ మేకర్స్‌కి అందజేశారు. ముహూర్తం షాట్‌కు అన్మోల్ శర్మ కెమెరా స్విచాన్ చేయగా, వివి వినాయక్ క్లాప్ ఇచ్చారు. తొలి షాట్‌కి కె రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. నటుడిగా మారిన ఫిల్మ్ మేకర్ సెల్వరాఘవన్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించనున్నారు. ఇది ఆయన చేస్తున్న తొలి తెలుగు సినిమా. ఇంధూజ రవిచంద్రన్ ని ఓ కీలక పాత్ర కోసం ఎంచుకున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది త్వరలో తెలియజేస్తారు. #RT4GM వాస్తవ సంఘటనల ఆధారంగా యూనిక్, పవర్ ఫుల్ కథతో రూపొందనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనున్నారు. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేయనున్నారు. సెన్సేషనల్ కంపోజర్ ఎస్ థమన్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. రవితేజతో థమన్‌కి ఇది 12వ చిత్రం కాగా, గోపీచంద్ మలినేనితో అతని 7వ చిత్రం, మైత్రీ మూవీ మేకర్స్‌తో 4వ చిత్రం. బిగిల్, మెర్సల్, తాజా సంచలనం 'జవాన్' వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలకు పని చేసిన అత్యంత ప్రతిభావంతుడైన సినిమాటోగ్రాఫర్ జికె విష్ణు #RT4GM కి డీవోపీ గా పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్ నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్ కాగ, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తుండగా, మయూక్ ఆదిత్య, శ్రీనివాస్ గవిరెడ్డి, ఎం వివేక్ ఆనంద్, శ్రీకాంత్ నిమ్మగడ్డ రైటర్స్. తారాగణం: రవితేజ, సెల్వరాఘవన్, ఇంధూజ రవిచంద్రన్ తదితరులు.



# సూర్య సినిమా కోసం ఆకాశం నీ హద్దురా టీం

విమర్శకుల ప్రశంసలు పొందిన, నేషనల్ అవార్డువిన్నింగ్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'సూరరై పొట్రు' (ఆకాశం నీ హద్దురా) కి దర్శకత్వం వహించిన సుధా కొంగర, హీరో సూర్య 43వ చిత్రం కోసం మరోసారి కలిసి పని చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు జి వి ప్రకాష్ సంగీతం అందించనున్నారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ చిత్రం సంగీత దర్శకుడిగా జివి ప్రకాష్‌కి ఇది 100వ చిత్రం కావడం విశేషం.
'సూరారై పోట్రు' సూర్య నటనా జీవితంలో ముఖ్యమైన స్థానాన్ని కలిగిన విశేషమైన చిత్రం. సూరరై పొట్రును రూపొందించిన అసాధారణమైన కోర్ టీమ్ ఉత్తమ నటుడు, ఉత్తమ నేపథ్య సంగీతం, ఉత్తమ నటి, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ చిత్రం విభాగాల్లో ఆ సంవత్సరం జాతీయ అవార్డులను గెలుచుకుంది. సూర్య43వ చిత్రం చేయడానికి ఆ టీం మళ్లీ కలిసి రావడం అతని అభిమానులను థ్రిల్ చేయడం ఖాయం. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ కీలక పాత్ర పోషించనున్నారు. సూర్య, దుల్కర్ ఇద్దరూ అద్భుతమైన పెర్ఫార్మర్స్. ఈ ఇద్దరినీ తెరపై చూడటం అభిమానులు, ప్రేక్షకులకు ఫీస్ట్ లా ఉండబోతుంది. నజ్రియా ఫహద్, విజయ్ వర్మ కూడా స్టార్ కాస్ట్‌లో భాగం కానున్నారు. #Suriya43ని సూర్య సొంత నిర్మాణ సంస్థ, 2D ఎంటర్‌టైన్‌మెంట్ పై జ్యోతిక, సూర్య, రాజశేఖర్ కర్పూర సుందరపాండియన్ పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. సూర్య, సుధా కొంగర, జి వి ప్రకాష్‌లు మళ్లీ కలిసి ఒక సినిమా కోసం వస్తున్నారనే వార్త, అది సెట్స్‌పైకి వెళ్లకముందే అంచనాలను పెంచింది.

# రెండో పెళ్లికి సిద్ధం

ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో మంచి గుర్తింపును సంపాదించుకుంది కథానాయిక అమలా పాల్. ప్రస్తుతం తమిళం, మలయాళ భాషలపై దృష్టిపెట్టిన ఈ సొగసరి త్వరలో పెళ్లికి సిద్ధమవుతున్నదని తెలిసింది. గతంలో తమిళ దర్శకుడు ఏ.ఎల్.విజయ్‌ను ప్రేమించి పెళ్లాడిందీ భామ. మూడేళ్లకే మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకుంది. ప్రస్తుతం ఆమె జగత్ దేశాయ్ అనే వ్యాపారవేత్తతో ప్రేమాయణాన్ని సాగిస్తున్నది. త్వరలో అతనితో కలిసి ఏడడుగులు వేయబోతున్నదని తెలిసింది. తాజాగా ఈ అమ్మడి పుట్టిన రోజు వేడుకలను ఓ రిసార్ట్‌లో ఘనంగా సెలబ్రేట్ చేశాడు జగత్‌దేశాయ్. ఈ సందర్భంగా ఉంగరం బహూకరించి అమలాపాల్‌కు పెళ్లి ప్రపోజ్ చేశాడు. అందుకు సమ్మతించిన అమలాపాల్ ప్రియుడికి ఆప్యాయంగా ఓ ముద్దిచ్చింది. ఈ వీడియోను జగత్‌దేశాయ్ తన సోషల్‌మీడియా ఖాతా ద్వారా పంచుకోగా అది కాస్త వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఈ జంట త్వరలో పెళ్లిపీటలెక్కబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. అమలాపాల్ ప్రస్తుతం ఓ మలయాళ చిత్రంలో నటిస్తున్నది.





# ప్లాట్' సరికొత్త ప్రయోగాత్మక చిత్రం

వికాస్ ముప్పాల, గాయత్రి గుప్తా, సాజ్వి పసల, సంతోష్ నందివాడ, కిషోర్ ప్రధాన పాత్రల్లో బి.బి.టి.ఫిల్మ్స్ బ్యానర్‌పై భాను భవ తారక దర్శకత్వంలో కార్తీక్ సేపురు, భాను భవ తారక, తరుణ్ విఘ్నేశ్వర్ సేరుపు నిర్మిస్తోన్న చిత్రం 'ప్లాట్'. గురువారం ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దర్శకుడు వేణు ఊడుగుల ముఖ్య అతిథిగా పాల్గొని ట్రైలర్‌ను విడుదల చేశారు.
ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో... డైరెక్టర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ.. 'ప్లాట్ టీం ఏడాది క్రితం నా వద్దకు వచ్చింది. పోస్టర్‌ను రిలీజ్ చేశాను. ఆ పోస్టర్ నాకు చాలా నచ్చింది. ఎంతో కొత్తగా, వైవిధ్యంగా ప్రయత్నించారు. ఇదొక ప్రయోగాత్మక చిత్రం. కారెక్టర్స్, క్యాస్ట్యూమ్స్, మాటలు, శబ్దాలు ఎంతో సహజంగా అనిపించాయి. ట్రైలర్ చూస్తే కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా అనిపిస్తోంది. భాను గురించి భవిష్యత్తులో అందరూ మాట్లాడతారు. ఫిల్మ్ మేకింగ్ మూమెంట్స్ వల్ల సినిమా పరిణామా క్రమం మారుతూ వచ్చింది. ఈ మూవీ ఇంకా అడ్వాన్స్‌గా ఉంటుందని అర్థం అవుతోంది. ఇలాంటి సినిమాలు థియేటర్లో ఆడితే ఇంకా కొత్తకథలు వస్తాయి. ఇలాంటి సినిమాలను ప్రేక్షకులు, మీడియా ముందుండి సపోర్ట్ చేయాలి' అని అన్నారు. వికాస్ ముప్పల మాట్లాడుతూ.. 'ఈ సినిమా నాకెంతో ప్రత్యేకం. 2012లో నటుడిగా కెరీర్ మొదలుపెట్టాను. శంకర్ తీసిన స్నేహితుడు చిత్రంలో నటించాను. ఈ సినిమా నాకు టర్నింగ్ పాయింట్.
గాయత్రీ గుప్తా మాట్లాడుతూ.. 'భాను, తరుణ్, కార్తీక్‌ల వల్లే ప్లాట్ మూవీ బయటకు వచ్చింది. ఆ ముగ్గురి స్నేహ బంధం చాలా గొప్పది. ఎంతో ప్యాషన్‌తో సినిమాను తీశారు. ఓ ఫిల్మ్ స్కూల్ నుంచి వస్తే ఎంత డీటైలింగ్‌గా చేస్తారో అంత అద్భుతంగా ఈ సినిమాను తీశారు. వికాస్ మంచి నటుడు. సజీవ్ అద్భుతంగా చేశాడు. సందీప్ బాగా నటించాడు. షూట్ చేసిన ప్రతీ రోజూ ఎంతో సరదాగా, ఎంజాయ్ చేస్తూ చేశామ'ని అన్నారు. కెమెరామెన్ రమణ్ మాట్లాడుతూ.. 'దర్శకుడితో నేను షార్ట్ ఫిల్మ్స్ టైం నుంచి కలిసి పని చేశాను. ఏది కావాలో, ఫ్రేమ్ ఎలా ఉండాలనేది ఎంతో క్లియర్‌గా చెబుతాడ'ని అన్నారు. నటీనటులు: వికాస్ ముప్పాల, గాయత్రి గుప్తా, సాజ్వి పసల, సంతోష్ నందివాడ, కిషోర్, తదితరులు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com